



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

బుధవారం 1 అక్టోబర్ 2025 పేజీలు 10


### స్థానిక సంస్థల ఎన్నికలను విజయవంతం చేయుటలో రాజకీయ పార్టీలు

# సహకారం అందించాలి



## జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30) : స్థానిక సంస్థల ఎన్నికలను విజయవంతం చేయుటలో రాజకీయ పార్టీలు సహకారం అందించాలని వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ మరియు సర్పంచ్ ఎన్నికలను రెండు విడుతలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు, ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ పెట్రోల్ బంక్ తదితర పబ్లిక్ ప్లేస్ లలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగించాలన్నారు. అక్టోబర్ 9న నోటిఫికేషన్ వస్తుందని వెల్లడించిన కలెక్టర్... ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫేజ్ %-×% ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని అన్నారు. అక్టోబర్ 23న మొదటి విడత పోలింగ్ జరు గుతుందని తెలిపారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫేజ్ %-××% ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, అక్టోబర్ 27న రెండవ విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు. నవంబర్ 11న ఓట్ల లెక్కింపు నిర్వహించబడుతుందని కలెక్టర్ అన్నారు. సర్పంచ్ ఫేజ్ %- ×% ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 17వ తేదీ నుండి 19వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, అక్టోబర్ 31న మొదటి విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు. మిగతా 2లో

## సమయపాలన పాటించని ఎంపీడీఓ..

-ప్రతి నిత్యం ఖాళీ కుర్చీతో ఎంపీడీఓ కుర్చీ దర్శనం

-అధికారుల పర్యవేక్షణ సరిగ్గా లేక అంతా వారి ఇష్టానురాజ్యమే అంటున్న ప్రజలు






చౌడాపూర్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30): రాజకీయ నాయకుల అండతో నా, అధికారుల అండాతోనో కానీ సమయ పాలన పాటించని చౌడాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం అధికారులు...కార్యాలయంలో ఖాళీ కుర్చీలు తప్ప అధికారులు ఎవ్వరు లేరు ప్రజలు ఏదైనా అవసరం కోసం కార్యాలయనికి వస్తే మీ పనులు చెయ్యడానికి మా అధికారులు ఉన్నాం"నీ, ఎంపీడీఓ నాతో మీకు పని లేదని వచ్చిన ప్రజలను దాబాయించడం జరు గుతుంది.సమస్యలు పరిష్కారించండి అంటు వచ్చిన ప్రజలను కార్యాలయం నుండి ఆఫీస్ అటెండర్ తో బయటకు తోయించడం జరుగుతుంది.అంత మా ఇష్ట రాజ్యం మీకు ఎందుకు అంటూ మాట్లాడుతూ..ప్రతీ రోజు సమయ పాలన పాటించకుండా తమ ఇష్టం వచ్చినట్టు ప్రజా పరిషత్ కార్యాలయనికి వస్తున్నా ఎంపీడీఓ,ఆయనను ఆదర్శంగా తీసుకుని క్రింది స్థాయి ఉద్యోగులు కూడా సమయ పాలన పాటించడంలేదని మండల కేంద్రంలోని ప్రజలు మాట్లాడు కుంటున్నారు.అస్సలు మండల కార్యాలయంలో ఎంపీడీఓ ఉన్నట్టా, లేనట్టా అని పలువురు ప్రజలు ప్రశ్నిస్తున్నారు.మండల కేంద్రంలో ఉన్న నర్సరీలను పట్టించుకోవడం లేదు,గ్రామాలలో ఉన్న సమస్యలు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.ఈ విషయం పై సంబంధిత జిల్లా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# మీ శేష జీవితం

## ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలి

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వీడ్కోలు కార్యక్రమంలో కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30) : పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి అన్నారు. మిగతా 2లో

## రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులదే విజయం

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



శంకర్పల్లి మేజర్ న్యూస్ సెప్టెంబరు 30) రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులదే విజయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మంగళవారం రోజున గోపులారం మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శంకర్పల్లి మండలానికి చెందిన సుమారు 150 మంది టిఆర్ఎస్, బిజెపి పార్టీకి చెందిన నాయకులు ఎమ్మెల్యే కాలే యాదయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మిగతా 2లో

## గుండ్లపోచంపల్లిలో అక్రమ షెడ్ల నిర్మాణం

- అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం



**మేడ్చల్, మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 30)** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో భారీగా అక్రమ షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా షెడ్ల నిర్మాణం కొనసాగుతుండటంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మిగతా 3లో

# జిల్లెలగూడలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

-"వందలాది మహిళలతో రసవత్తరంగా సాగిన బతుకమ్మ పండుగ" - "ఫెడరేషన్ ఆఫ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలతో ఉత్సాహంగా నిర్వహణ"



బాలాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30): గాయత్రీ నగర్ లో వందలాది మహిళలతో రసవత్తరంగా సాగిన బతుకమ్మ పండుగ ఈ వాతావరణంలో కళకళలాడిన కాలిన్ని అసోసియేషన్ సభ్యులు, మహిళలు పలువురు అన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ గాయత్రీ నగర్ ఎక్స్ రోడ్ వద్ద లైబ్రరీ భవనం సమీపంలో ఫెడరేషన్ ఆఫ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, మహిళా విభాగం ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 7 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు జరిగిన ఈ వేడుకలో వందలాది మహిళలు, కాలనీవాసులు పాల్గొని బతుకమ్మ ఆడుతూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా శాసన సభ్యురాలు, మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి, సుప్రీం కోర్టు అడ్వకేట్ విజయలక్ష్మి పాల్గొని మహిళలకు, కాలనీవాసులకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, వివిధ పార్టీల స్థానిక నాయకులు కూడా పాల్గొని మహిళలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ వంటేరు నర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, ట్రెజరర్ ప్రేమ్ చంద్రారెడ్డి, సభ్యులు నాగేశ్వరరావు, శ్రవణ్, పద్మాచారి, వెంకటయ్య, శాంతమూర్తి, సుధాకర్ రెడ్డి, బాలస్వామి, శేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మహిళా విభాగ సభ్యులు మాలతి, సునీత, జయశ్రీ, చందన తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అదేవిధంగా అక్టోబర్ 2న జరగబోయే జమ్మిపూజ, రావణదహనం కార్యక్రమాలను ఇదే విధంగా విజయవంతం చేయాలని ఫెడరేషన్ అధ్యక్షుడు, కార్యదర్శులు మహిళలకు, కాలనీవాసులకు విజ్ఞప్తి చేశారు.

## కేంద్ర మంత్రిని కలిసిన చేవెళ్ల బీజేపీ నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 30): కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షులు గణేష్ కుండేతో కలిసి చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు డా.మల్లారి వైభవ్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు పాండురంగారెడ్డి, నాయకులు గుడుపల్లి మధుసూదన్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. బీజేపీలో యువతకు అధిక ప్రాధాన్యత ఉంటుందని, పార్టీని మరింత పటిష్టపర్చాల్సిన బాధ్యత బీజేవైఎం కార్యకర్తలపై ఉందని తెలిపారు.

## బతుకమ్మ సంబరాల్లో మాజీ కౌన్సిలర్ కె ఉషారాణి



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)నర్సింగి మున్సిపాలిటీ పరిధిలోని నార్సింగి గ్రామంలో బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మను తీరొక్క పూలతో అందంగా ముస్తాబు చేసి పాటలు పాడుతూ కోలాటాలు ఆడుతూ పండుగను సంతోషంగా నిర్వహించుకున్నారు. మాజీ కౌన్సిలర్ ఉషారాణి ఆడపడుచులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా 17వ వార్డులో బతుకమ్మ బావి ని విద్యుత్ దీపాలను మున్సిపల్ అధికారులతో ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షుడుఅశోక్ యాదవ్, మాజీ కౌన్సిలర్ కిరణ్ ,మాజీ వార్డు సభ్యులు జల్లి వెంకటేష్, గిరిధర్ రెడ్డి, శ్రీధర్ యువ నాయకులు, మహిళలు, చిన్నారులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులదే విజయం

*మొదటిపేజీ తరువాయి...* ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అమలు చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసే ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో చాలామంది నాయకులు ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతారని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని జెడ్పిటిసి మరియు ఎంపీటీసీలు, సర్పంచులు,వార్డు లు కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని అన్నారు. మండలంలోని గోపులారం, మహారాజ్పేట్, ఇరుకుట్ల తండా, దొంతన్ పల్లి, గ్రామాల నుండి ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జోగు నరసింహ, మాజీ సర్పంచ్ మానెమ్మ సామయ్య, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, మాజీ సొసైటీ డైరెక్టర్ లింగారెడ్డి, రవీందర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు సత్యనారాయణ, నాయకులు రాఘవేందర్, గొట్టయ్య, కిషన్, మహేందర్, శ్రీకాంత్, ప్రశాంత్, గణేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడానికి ముగ్గురు పిల్లలు గల అభ్యర్థులకు మినహాయింపు ఇవ్వాలి



శంకర్పల్లి మేజర్ న్యూస్ సెప్టెంబరు 30) రాబోయే స్థానిక ఎన్నికలలో పోటీ చేయడానికి ముగ్గురు పిల్లలు గల అభ్యర్థులకు మినహాయింపు ఇవ్వాలని రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ అధికార ప్రతినిధి తొండ రవి అన్నారు. సోమవారం రోజున విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ మినహాయింపు ఇస్తామని ప్రభుత్వాలు చెప్పిన అప్పటి ప్రభుత్వం చేయలేకపోయింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కూడా ముఖ్యమంత్రులు మారిన జీవో మాత్రం తీసుక రావడంలో విఫలమయ్యారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం జీవో అమలు చేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ జీవోను అమలు చేయాలని ఆయన తెలిపారు. ఎంతోమంది అభ్యర్థులు ముగ్గురు పిల్లల విషయంలో నిరుత్సాహపడుతున్నారని , ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం జీవోను అమలు చేయాలని ఆయన కోరారు. ఒకవేళ ఈ జీవోను అమలు చేయకపోతే రాష్ట్రంలో జరిగే అన్ని ఎన్నికలకు కూడా ఈ జీవోను రద్దు చేయాలని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనే ఈ జీవో ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఇప్పటి కైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవోను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికలను విజయవంతం చేయుటలో రాజకీయ పార్టీలు

## సహకారం అందించాలి

*మొదటిపేజీ తరువాయి...* సర్పంచ్ ఫేజ్ ఫేజ్ - II ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, నవంబర్ 4న రెండవ విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు. ఎన్నికలలో తమ సహకారం అందించి ఈ స్థానిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు తమ వంతు సహకారం అందించి స్థానిక ఎన్నికలు విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, డీపీఓ సురేష్ మోహన్, కాంగ్రెస్ నుండి ఆవుల యాదయ్య, నవీన్ కుమార్, జంగారెడ్డి, బీఆర్ఎస్ నుండి సత్తు వెంకటరమణ రెడ్డి, మిట్టు జగదీశ్వర్, బీజేపీ నుండి అందెల శ్రీరాములు, దేవేందర్ రెడ్డి, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మీ శేష జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలి

*మొదటిపేజీ తరువాయి...* మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు గారి పదవి విరమణ సందర్భంగా మంగళవారం నాడు కలెక్టరేట్ లో పదవివిరమణ కార్యక్రమం నిర్వహించి డాక్టర్ వెంకటేశ్వరరావు గారిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పదవి విరమణ అనేది ప్రతి ప్రభుత్వ ఉద్యోగిజీవితంలో తప్పనిసరని, తన ఉద్యోగ జీవితంలో ఎలాంటి అవరోధం లేకుండా విధి నిర్వహించడం జరిగిందని అన్నారు. పదవీ విరమణ తర్వాత మీ జీవితంఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కొత్తఅధ్యాయం మీకు ప్రశాంతతను, సంతోషాన్ని ఇవ్వాలని ఆశిస్తున్నాను. పదవివిరమణ కార్యక్రమానికి హాజరైన పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, డిఆర్ఓ సంగీత, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న దేప సురేఖ



జల్ పల్లి, మేజా న్యూస్ (సెప్టెంబర్ 30):మహేశ్వరం నియోజకవర్గం, ఆర్కే పురం డివిజన్, అల్మాపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ ఉత్సవాలలో ఆర్కేపురం డివిజన్ మాజీ కార్పొరేటర్, జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దేప సురేష్ భాస్కర్ రెడ్డి పాల్గొని, కాలనీ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా అల్మాపురి కాలనీ మహిళలందరికీ ఆమె బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామీణ క్రీడాకారులకు ప్రతి ఒక్కరు ప్రోత్సాహం అందించాలి : యూత్ కాంగ్రెస్ మండల మాజీ ఉపాధ్యక్షులు గజ్జె సత్యంగౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 30): మట్టిలో మాణిక్యాల్లా ప్రతిభ కలిగిన గ్రామీణ క్రీడాకారులందరికి ప్రతి ఒక్కరు తమవంతు ప్రోత్సాహాన్ని అందించాలని యూత్ కాంగ్రెస్ మండల మాజీ ఉపాధ్యక్షులు గజ్జె సత్యంగౌడ్ కోరారు. క్రీడాకారుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం క్రీడా కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు ఆయన వివరించారు. మాడ్గుల మండలం సుద్దపల్లి గ్రామంలోవిజయదశమిని పురస్కరించుకొని ప్రీమియర్ లీగ్–2 క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటుచేశారు. ఈ టోర్నమెంట్‌లో ప్రతిభచూపిన క్రీడాకారులకు మొదటి బహుమతి కింద 10వేల 116 రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని యూత్ కాంగ్రెస్ మండల మాజీ ఉపాధ్యక్షులు గజ్జె సత్యంగౌడ్ అందజేశారు. అదేవిధంగా ద్వితీయ బహుమతి కింద 5016 రూపాయల నగదును కోట్ల కుమార్ అందజేశారు. షీల్డ్‌ను మిడిదొడ్డి సైదులు, మెడల్స్‌ను ఏటెల్లి శేఖర్‌యాదవ్, క్రీడా మైదానం ఏర్పాటు తదితరాలను మిడిదొడ్డి ఉపేందర్‌లు సమకూర్చారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన క్రికెట్ జట్లతో పాటు సుద్దపల్లి గ్రామస్థులు, యువకులు పాల్గొన్నారు.

## అన్నదానం మహా ప్రసాదం: విశ్వనాథ్ గౌడ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30):దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వ హించే అన్నదానం మహా ప్రసాదం అని రంగారెడ్డి జిల్లా బీజేవైఎం కార్యదర్శి ఈరంకి విశ్వనాథ్ గౌడ్ అన్నారు. దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మామిడిపల్లి సీఐఎస్ఎఫ్ పెద్దమ్మ దేవాలయం వద్ద ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో విశ్వనాథ్ గౌడ్ పాల్గొన్నారు.

# గుండ్ల పోచంపల్లిలో అక్రమ షెడ్ల నిర్మాణం



మొదటిపేజీ తరువాయి... ప్రజల తెలిపిన వివరాల ప్రకారం, ఇప్పటికే నాలుగు భారీ షెడ్లు మున్సిపాలిటీ అనుమతి లేకుండానే నిర్మాణ దశలో ఉన్నాయి. రాత్రింబగళ్లు పనులు కొనసాగుతుండగా, అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు కారణమైంది. కొంతమంది ప్రభావశీలుల ఒత్తిడితో కిందిస్థాయి సిబ్బంది కూడా ఈ అక్రమ నిర్మాణాలపై కన్నెత్తి చూడటం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

జనావాసాల మధ్య షెడ్ల నిర్మాణం భవిష్యత్తులో అగ్నిప్రమాదాలు వంటి ప్రమాదాలకు దారి తీసే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే నిర్మాణాలకు అనుమతులు తీసుకోకపోవడం వలన మున్సిపాలిటీకి ఆర్థిక నష్టం వాటిల్లుతోందని ప్రజలు చెబుతున్నారు.

ఈ నేపథ్యంలో ఇలాంటి అక్రమాలకు తక్షణమే అడ్డుకట్ట వేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్‌ను ప్రజలు కోరుతున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గత పాలనలో తీసుకున్న తప్పు నిర్ణయాల వల్ల అధోగతికి గురైనప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వ పనితీరుతో కొంత మెరుగవుతున్న ఈ సమయంలో ఇలాంటి అవినీతి బాగోతాలకు చెక్ పెట్టి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నెల రోజుల వ్యవధిలోనే తహసీల్దార్ బదిలీ

- కొడంగల్ నూతన తహసీల్దార్‌గా పి.రాంబాబు నియామకం
- తహసీల్దార్ దీపక్ శ్యామ్సున్ బదిలీకి రాజకీయ వత్తిడిలే కారణమా..?

**కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 30):** కొడంగల్ తహసీల్దార్ దీపక్ శ్యామ్సున్ బదిలీ మండలంలో చర్చనీయాంశంగా మారింది. పదవీ చేపట్టిన నెల రోజుల వ్యవధిలోనే ఆయనపై బదిలీ వేటు పడటం గమన్వారం. తహసీల్దార్ దీపక్ శ్యామ్సున్ కొడంగల్ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన నెల రోజుల వ్యవధిలోనే ఆయనను ఇక్కడి నుంచి బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన బదిలీ అంశం కొడంగల్‌లో చర్చనీయాంశంగా మారింది. దీనికి రాజకీయ వత్తిడిలే కారణమా..? అని మండలవాసులు చర్చించు కుంటు న్నారు. కొడంగల్ తహసీల్దార్‌గా పి.రాంబాబు నియామకం కొడంగల్ తహసీల్దార్ దీపక్ శ్యామ్సున్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో హైదరాబాద్‌లోని సెక్రటరీ యేట్‌లో విధులు నిర్వహిస్తున్న పి.రాంబాబు నూతన తహసీల్దార్‌గా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు ఎల్లవేళాల అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని తెలిపారు.






కొడంగల్ తహసీల్దార్ కార్యాలయం, కొడంగల్ నూతన తహసీల్దార్ పి.రాంబాబు

# జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు...



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30):** జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ సందర్భంగా జిల్లా ఎస్పి కె.నారాయణ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ ప్రాంగణంలో సమావేశమైన అధికారులు, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులందరికీ నిరంతరం శాంతి భద్రతల పరిరక్షణలో నిమగ్నమయ్యే పోలీసులు, ఇలా కుటుంబ సమేతంగా మన సంస్కృతిని చాటే ఈ వేడుకలో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోంది అని అన్నారు. ఈ పూల పండుగ మీ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా ఎస్పి బి.రాములు నాయక్,వికారాబాద్ డిఎస్పి N. శ్రీనివాస్ రెడ్డి, ఉమెన్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ సరోజ, వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్, ఆర్ఐలు జిల్లాలోని ఉమెన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యక్తిపై హత్యాయత్నం....

- ప్రాణాపాయ స్థితిలో కిన్నెర జంగయ్య
- ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స





**మేడిపల్లి మేజర్ న్యూస్ సెప్టంబర్ 30**

ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారిపై హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన రాచకొండ కమీషనరేట్ మేడిపల్లి పోలీస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఘట్ కేసర్ మండలం కాచవాని సింగారం గ్రామానికి చెందిన మహిళతో ఏదులాబాద్ గ్రామానికి చెందిన తోటకూర శ్రీనివాస్ తో వివాహం జరిగింది.

హత్యకు వివాహేతర సంబంధమని తన భార్యకు జంగయ్యతో వివాహేతర సంబందం ఉందన్న విషయం శ్రీనివాస్‌కు తెలియడంతో మూడుసార్లు కుల పెద్దలతో పంచాయతీ పెట్టి ఇరువురికి నచ్చజెప్పారు. పంచాయతీలో పెద్దలు చెప్పినా కూడా వారి ఇద్దరిలో ఎలాంటి మార్పు రాకపోవడంతో పాటు వివాహేతర సంబందం కొనసాగాస్తున్నారు. దీంతో శ్రీనివాస్ కక్ష పెంచుకుని ఎలాగైనా జంగయ్యను హతమార్చాలని పన్నాగం పన్నాడు.

మంగళవారం మద్యాహ్నం జంగయ్య తన ద్విచక్ర వాహనంపై మేడిపల్లి వైపు వస్తుండగా పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిదిలోని సాయి ఐశ్వర్య కాలనీ సమీపంలోకి రాగా వెనుకాల కారుతో అతివేగంగా వచ్చి ద్విచక్రవాహనాన్ని శ్రీనివాస్ ఢీకొట్టాడు వెంటనే తన వెంట తెచుకున్న రాడ్తో తలపై దాడి చేశాడు.

తీవ్ర గాయాలైన జంగయ్య చనిపోయాడని అనుకుని వెంటనే కారులో ఘట్కేసర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. తీవ్రగాయలైన జంగయ్యను చికిత్స నిమిత్తం స్థానికులు ఓ ప్రవేటు దవాఖానకు తరలించారు. ఈ సంఘటనకు సంబందించి మేడిపల్లి పోలీసులకు మాత్రం ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

# శ్రీ దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే టిఆర్ఆర్



**పరిగి. మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)** పరిగి పట్టణంలోని ఆర్టీసీ డిపోలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత అమ్మవారిని మంగళ వారం పరిగి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆశీర్వచనం అందించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## కొర్రెముల లక్ష్మీనగర్‌లో భక్తి శ్రద్ధలతో మేరమ్మ యాడి పండగ ఉత్సవాలు



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30) :**

పోచారం మున్సిపాలిటీ పరిధిలోని కొర్రెముల లక్ష్మీనగర్ కాలనీలో మంగళవారం గిరిజనులు మేరమ్మ యాడి పండగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వజ్రా హాస్పిటల్స్ ఎండి డాక్టర్ జి. ప్రకాష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిరిజన సాంప్రదాయం ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాంబాబు, నాయకులు నరేందర్, మెహన్, తెలంగాణ రాష్ట్ర ఫార్మర్ ఆర్ట్ కమిషనర్ డాక్టర్ జి.ఎస్. నాయక్, ఇతర గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## దుర్గామాత పూజ కార్యక్రమంలో పాల్గొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి...



దుర్గామాత పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి.

**పరిగి. మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30).**

పరిగి పట్టణంలోని ఆర్టీసీ డిపోలో ప్రతిష్టించిన శ్రీ దుర్గా మత అమ్మవారికి ఆర్టీసీ ఉద్యోగులు నిర్వహించిన పూజా కార్యక్రమంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో బిఆరెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ హనుమంత్ రెడ్డి కౌన్సిలర్ కృష్ణ నాయకులు మీర్ తాహేర్ అలీ, మల్లేష్, ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి : ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి





కందుకూరు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 30):రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి సూచించారు.మంగళవారం మండల పరిషత్ సమావేశమందిరంలో రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీవోలు, తాహసీల్దార్‌లు, డిప్యూటీ తాహసీల్దార్‌లు,జోనల్ అధికారులు, ఏఈలతో సమావేశం నిర్వహించారు. ఈ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోశించాల్సి ఉంటుందని అన్నారు.ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను పూర్తి పారదర్శకంగా నిబంధనలకు అనుగుణంగా ప్రతిఅధికారి నిబద్ధతతలో పనిచేయాలని సూచించారు. ఎన్నికల నిబంధనలపై పూర్తి అవగాహన క లిగి వాటిని కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉంటుందని ఉందని అన్నారు. ఎన్నికల బ్యాలెట్ పత్రాల ద్వారా జరుగుతున్న నేపథ్యంలో నామినేషన్లు స్వీకరణ స్క్రూటీని ఉపసంహరణ గుర్తుల కేటాయింపు, పోలింగ్, కౌటింగ్ వరకు ప్రతి దశలో రిటర్నింగ్ అధికారులు జాగ్రత్తగా పూర్తి స్థాయిలో బాధ్యతగా వ్యహరించాలని సూచించారు.కందుకూరు జడ్పీటీసీ రిటర్నింగ్ అధికారి సుధారాణి,(ఏడీఏ వ్యవసాయ అధికారి ) మహేశ్వరం జడ్పీటీసీ ఆర్‌వో సురేష్ డిప్యూటీ డైరెక్టర్ హర్టికల్చర్, అమనుగల్లు జడ్పీటీసీ ఆర్‌వో శోభరాణి ఏడీఏ (ఆమనుగల్లు), కడ్తాల్ ఆర్‌వో రాజేషం(డీబీసీడీవో రంగారెడ్డి), తలకొండపల్లి జడ్పీటీసీ ఆర్‌వో అనిల్‌కుమార్ (డీఈ మహేశ్వరం), తాహసీల్దార్ మహేశ్వరం అప్పల నాయుడు,తాహసీల్దార్ కందుకూరు గోపాల్, తాహసీల్దార్ ఆమనుగల్లు పహీమ్ ఖాద్రి,తాహసీల్దార్ కడ్తాల్ ఆదిత్య,తాహసీల్దార్ తలకొండపల్లి పి.రమేష్, ఎంపీడీవో మహేశ్వరం శైలజ,ఎంపీడీవో కందుకూరు సరిత, ఎంపీడీవో అమనుగల్లు కుసుమ మాధురి, ఎంపిడీవో కడ్తాల్ సుజాత, ఎంపీడీవో తలకొండపల్లి శ్రీకాంత్‌లు ఉన్నారు.

# దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యేలు

**★శివాజీ యూత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉత్సవమండపంలో దుర్గామాతకు పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌లు**



నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 30): నందిగామ మండల కేంద్రంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత ఉత్సవమండపాన్ని మంగళవారం ఉమ్మడి మహబూబ్‌నగర్ శాసనమండలి సభ్యులు నగారకుంట నవీన్‌కుమార్‌రెడ్డి స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి సందర్శించారు. అదేవిధంగా బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ దుర్గామాతను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు వేరు వేరుగా ఉత్సవకమటి సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్ర అంజయ్య గౌడ్ సహకారంతో ఏర్పాటుచేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఉత్సవకమిటి ఆధ్వర్యలో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌లను శాలువాలతో ఘనంగా సత్కరిచారు. ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి వెంట రేగొండ రవీందర్ రెడ్డి, యువసత్తా లక్ష్మణ్, ఎదిర శ్రీకాంత్ గౌడ్, ప్రవీణ్, యూత్ సభ్యులు రవి, సంతోష్, ప్రవీణ్ రెడ్డి, సురేష్ గౌడ్, వెంకటేష్ యాదవ్, యువకులు శేఖర్ రెడ్డి, నవీన్ యాదవ్, ప్రశాంత్,శ్రవణ్, సంపత్, దినేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మాజీ జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ సర్పంచ్ జిల్లెల్ల వెంకట్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు కొమ్ము వెంకటయ్య, వంకాయల రామన్న, గడ్డల యాదగిరి, తుప్పుడు నర్సింహ్మా, నేరెళ్ల బాల్ రెడ్డి, రాంబాబు, శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వర్, బుర్రి సురేందర్ రెడ్డి, చందర్ దొర, ఎర్ర శ్రీనివాస్, ఎర్ర రామేశ్వర్ గౌడ్ కుటుంబ సభ్యులు, యూత్ సభ్యులు రవి సంతోష్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# దుర్గాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

**– చేవెళ్లలో దుర్గాదేవి చండీయాగం**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 30)ః దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు చేవెళ్లలో భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. చేవెళ్ల పట్టణంలోని రచ్చబండ దుర్గామాత అమ్మవారికి ప్రతిరోజు భక్తిశ్రద్ధలతో భక్తులు పూజలు జరుపుతున్నారు. దుర్గామాత అమ్మవారు 9వ రోజు దుర్గాదేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మండపం వద్ద మహా చండీయాగం నిర్వహించారు. భక్తులు మంగలి యాదగిరి, దేవర శ్రీధర్‌రెడ్డి, మున్నూర్ దామోదర్, పాగా వెంకటేష్ దంపతులు చండీయాగం నిర్వహించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. దుర్గామాత మండపం వద్ద చేవెళ్ల వాస్తవ్యులు బురాన్ నర్సింలు బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు. సోమవారం రాత్రి మండపం వద్ద కలివివనం చిత్రం యూనిట్ సభ్యులు, డైరెక్టర్ రాజునరేంద్ర, హీరోయిన్ నాగదుర్గ, సీనియర్ నటులు సమ్మెట గాంధీ, సత్యనారాయణ, నిర్మాతలు మల్లికార్జున్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, వడ్ల హరి, చిన్నారులు సందడి చేశారు. చిత్ర హీరోయిన్ నాగదుర్గ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, జిల్లా అధ్యక్షులు రాజుభూపాల్‌గౌడ్, చేవెళ్ల సోసైటీ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు మంగలి యాదగిరి, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మహాగౌరి రూపంలో అమ్మవారు..



మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)ః దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని భాగ్యలక్ష్మి కాలనీలో శ్రీ దుర్గా మాత ఆలయంలో కొలువైన అమ్మవారిని శ్రీ మహాదేవి గౌరి దేవి అవతారంలో దర్శనమివ్వడంతో గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ తలారి మహేష్, మణికొండ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ బుద్దోలు శ్రీరాములు, నార్సింగ్ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు శ్రవణ్‌కుమార్, గంగాధర్, ఆలయ కమిటి సభ్యులు బాల్‌రెడ్డి, మల్లారెడ్డి, నర్సింగ్‌రావుతో పాటు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# మణికొండలో ఆయుధ పూజ...



మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)ః దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని పలు ప్రభుత్వ కార్యాలయంలో వాహానాలు మరియు పనిమూట్లతో నిర్వహించిన ఆయుద పూజలో మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు, నార్సింగ్ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్‌తో పాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాల్లో చిన్నారుల భరతనాట్య ప్రదర్శన



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30) జగదంబ నగర్ వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ వారు నెలకొల్పిన అమ్మవారి మండపంలో సోమవారం రాత్రి అచ్యుత డాన్స్ అకాడమీ అధినేత ఎం. ప్రియాంక ఆధ్వర్యంలో చిన్నారులు భరతనాట్య నృత్యం ప్రదర్శన చేశారు. చిన్నారులు ఆహాభావాలను వ్యక్తపరుస్తూ చేసిన నృత్యానికి మంత్రముగ్ధులయ్యారు. భరతనాట్యం చేసిన హాసిని, తరిని, వైష్ణవి ,జి .నిత్యశ్రీ ,ఎన్. ప్రణవి ,నివేదిత, సాన్వి లకు మండప నిర్వాహకులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ .వినోద్ కుమార్, ఎం సందీప్, ఎన్. శ్రీకాంత్, శ్రీనివాస్, ఏ. శ్రీశైలం, అరవింద్ రాజ్, సందీప్ చారి తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com



## తాండూరు సెగ్మెంట్‌లో లోకల్ బాడీ ఎన్నికల్లో

# బీఆర్ఎస్ పార్టీ సత్తా చూపిస్తాం..

● అత్యధికంగా జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంటాం ● ఈ ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత ఇస్తాము ● కాంగ్రెస్ మోసలను నిలదీస్తాం ● మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

**తాండూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30):**
తాండూరు నియోజకవర్గంలో ఈ లోకల్ బాడీ ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీ సత్తా చూ పిస్తాం అని తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నా రు. తాండూరు పట్టణంలోని తమ నివాసం దగ్గర ఉన్న పార్టీ కార్యాలయం లో మంగళవారం నాడు నియోజకవర్గం స్థాయిలో జరిగిన పార్టీ శ్రేణుల సమావేశ ంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో తాండూరు టౌన్‌తో పాటు తాండూరు, బషీరాబాద్, యాలల, పెద్దేముల్, కోట్ పల్లీ, మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోహిత్ రెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలు, బుటకపు మాట లు చెప్పి అధికారంలోకి వచ్చి ఇప్పుడు హామీలను నెరవేర్చక ప్రజలను దగా చేస్తుంది అని అన్నారు. ఈ నియోజకవర్గంలో మెజార్టీ జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, స్థానాలను కైవసం చేసుకుంటాం అని అన్నారు. తాండూరు అవినీతి రాజ్యం ఎలుతుంది అని అన్నారు. ఇక్కడ అవినీతి, అక్రమాలకు. అంతు లేకుం డా పోహింది అని అన్నారు. ఈ ఎన్నికల్లో యువత కు ప్రాధాన్యత ఇస్తాము అని పేర్కొన్నారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తిరిగే పరిస్థితి లేదు అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షులు అప్పు, నర్సిరెడ్డి, వీరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ తో పాటు నేతలు వెంకట్ రెడ్డి, నర్సిములు, శ్రీనివాస్ చారి, మల్లారెడ్డి, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పైలెట్. హాజరైన పార్టీ శ్రేణులు.



## ఎస్బి ఎస్ఐ ఎండి హఫీజ్ పదవి విరమణ

● వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పి కె. నారాయణరెడ్డి



పదవి విరమణ పొందుతున్న ఎస్బి ఎస్ఐ ఎండి హఫీజ్‌ను సన్మానిస్తున్న ఎస్పి కె. నారాయణరెడ్డి

**వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 30):** పదవీ విరమణ పొందుతున్న ఎస్బి ఎస్ఐ ఎండి హఫీజ్‌కి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వారిని సన్మానించారు. పదవీ విరమణ సందర్భంగా జిల్లా ఎస్పి కె. నారాయణ రెడ్డి మాట్లాడుతూ పదవి విరమణ ప్రతి ఉద్యోగి జీవితంలో సాదారణం అని దాదాపు 41 సంవత్సరాల పోలీసుశాకలో సేవలం దించారని గుర్తు చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో మీ పాత్ర మరువలేనిది అని అన్నారు. మీరు పదవీ విరమణ తర్వాత మీ కుటుంబంతో కలిసి సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా మన్నారు. సమాజానికి మీరు చేసిన సేవ వెలకట్టలేనిది. మీ విశ్రాంత జీవితం ప్రశాంత ంగా, ఆనందమయంగా సాగాలని ఆశిస్తున్నాము, అని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ పదవీ విరమణ పొందుతున్నా ఎస్ఐ హఫీజ్‌ని శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా ఎస్‌పి. బి రాములు నాయక్, ఎస్బి ఇన్స్పెక్టర్ డివిపి రాజు, ఎస్బి సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్పి కార్యాలయంలో ఆయుధ పూజ కార్యక్రమం



ఆయుధ పూజ చేస్తున్న దృశ్యం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 30):** జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆయుధ పూజ మరియు వాహన పూజలో జిల్లా ఎస్పి కె.నారాయణ రెడ్డి పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ప్రజ లు తమ వృత్తికి సంబంధించిన పరికరాలకు కృతజ్ఞ తలు తెలుపుతూ ఆయుధ పూజను నిర్వహిస్తారు. ఈ సంప్రదాయాన్ని అనుసరి స్తూ, పోలీస్ శాఖ కూడా అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ వేడుకను జరుపు కుంది. శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం అప్రమత్తంగా ఉండే పోలీసులు, తమ విధి నిర్వహణలో ఉపయోగిం చే ఆయుధాలను, వాహ నాలను దైవస్వరూ పంగా భావించి ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ పూజల ద్వారా వాటి పట్ల తమ కృతజ్ఞతను చాటుకుంటారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ... ఈ పూజలు సిబ్బందిలో నూతనోత్సాహాన్ని నింపు తాయని, విధి నిర్వహణలో మరింత అంకితభావంతో పనిచేయడానికి స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అయిన విజయదశమి, ప్రజలందరి జీవితాల్లో సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం, పోలీస్ సిబ్బంది మధ్య ఐక్యతను మరియు ఆధ్యాత్మిక భావనను పెంపొందింస్తుందని తెలిపారు.



వాహన పూజ చేస్తున్న ఎస్పి నారాయణరెడ్డి

ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా ఎస్‌పి .బి రాములు నాయక్, ఏఆర్ డిఎస్‌పి యు వీరేశ్, ఆర్ఐ డేవిడ్ విజయ్ కుమార్, ఆర్ఐ అంజద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## డిఎం ఎచ్ఓ కె.లలితా దేవి బదిలీ



**వికారాబాద్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 30):** వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. లలితాదేవి బదిలీ అయ్యారు. రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా నియమించిన ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆమె బదిలీ కావడంతో వికారాబాద్ జిల్లా ఇంచార్జ్ డిఎం ఎచ్ఓగా ఎంసిఎచ్ ప్రోగ్రాం అధికారిని డాక్టర్ పవిత్రను నియమించారు.

## మాంస దుకాణాలను మూసివేయాలని దుకాణాలకు నోటీసులు అందజేసిన మున్సిపల్ అధికారులు



**మేడిపల్లి మేజర్, న్యూస్ సెప్టెంబర్ 30**
అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోని చికెన్, మటన్, చేపల దుకాణా లు, ఇతర మాంస దుకాణా లను మూసివే యాలని నగర కమిషనర్ టిఎస్వీఎన్ త్రిలేశ్వర్ రావు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిభందనలను అతిక్రమిస్తే జరిమానాతో పాటు చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలియజేశారు. ఈ సందర్భంగా నగరంలో అన్ని మాంస దుకాణాలకు మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్. ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ బాలమురళీకృష్ణ, వార్డ్ అధికారులు పాల్గొన్నారు.





మటన్ షాప్ నిర్వాహకుడికి నోటీసు అందజేస్తున్న మున్సిపల్ సిబ్బంది

# కోల బాలరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో కీసరలో స్వచ్ఛ భారత్ సందడి

● సేవా పక్షంలో భాగంగా ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో శుభ్రతా కార్యక్రమం

**కీసర, మేజర్ న్యూస్, సెప్టెంబర్ 30:**
సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా కీసర మండల బీజేపీ అధ్యక్షుడు కోల బాలరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో కీసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో మంగళవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం ఘనంగా జరిగింది. బాలరాజ్ యాదవ్ పిలుపుతో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆరోగ్య కేంద్రం పరిసరాల్లో శుభ్రతా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలరాజ్ యాదవ్ మాట్లాడుతూ, "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా స్వచ్ఛ భారత్ ఉద్యమం కొనసాగుతోంది. పరిశుభ్రతే పరమౌషధం. ప్రతి పౌరుడు తన పరిసరాలను శు భ్రంగా ఉంచడంలో భాగస్వామి కావాలి" అని పిలుపునిచ్చారు. సేవా పక్షం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచి, సమాజాన్ని పరిశుభ్రంగా మార్చడమే బీజేపీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.



ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, బోగారం మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా నాయకులు బోడ శ్రీనివాస్ రావు, రాగుల అశోక్ ముదిరాజ్, మెట్టు కృష్ణ యాదవ్, గుండెబోయిన ఐలయ్య యాదవ్, దొబ్బల శ్రీశైలం యాదవ్, కొల్కూరు నగేష్ ముదిరాజ్ పాల్గొన్నారు. అలాగే మండల ప్రధాన కార్యదర్శులు నల్ల వెంకట్ రెడ్డి, అబ్రబోయిన నాగరాజ్ ముదిరాజ్, మండల ఉపాధ్యక్షులు గోసుల శ్రీనివాస్ పటేల్, సత్యం (ఎల్ఐసి), పొట్ట జంగయ్య, పొట్ట ఆంజనేయులు, శక్తి కేంద్రం ప్రముఖులు చీర పాపయ్య (అన్నోజి గూడెం), మల్లారెడ్డి, శక్తి కేంద్రం ప్రబారి కొల మల్లేష్ యాదవ్, రామిడి ప్రభాకర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు చంద్రమౌళి చారి, ఆంజనేయులు, కొల శ్రీనివాస్, వేణుగోపాల్ యాదవ్, లింగం కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

బుధవారం
1 అక్టోబర్ 2025

# భక్తిభావాలతోనే సమాజంలో శాంతి వెల్లివిరుస్తుంది

▶▶ కాౖట్రగానితాండ తుల్జాభవానీమాత ఆలయాభివృద్ధికి రూ. 50116/ల విరాళం అందజేసిన ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి

▶▶ ఆలయకమిటీ సభ్యులు, తాండనాయకులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 30): దైవచింతన, భక్తిభావాలతోనే సమాజంలో శాంతి వెల్లివిరుస్తుందని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల పెంపుకు దోహదం చేసే దేవాలయాల నిర్మాణానికి, అభివద్ధికి తమవంతు సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం కాౖట్రగానితాండలో నూతనంగా నిర్మించిన తుల్జాభవానీ ఆలయాన్ని మంగళవారం ఏఎమ్‌సి మాజీ చైర్మన్ బికెఆర్ సందర్శించారు. ఈసందర్భంగా ఆలయకమిటి సభ్యులు, తాండనాయకులు ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు ఆయన ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తుల్జాభవానీ మాత ఆలయాభివృద్ధికి 50వేల 116 రూపాయల విరాళాన్ని ఆయన ఆలయకమిటి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏఎమ్‌సి మాజీ చైర్మన్ బికెఆర్ మాట్లాడుతూ మాడ్గుల మండల వ్యాప్తంగా దైవ కార్యక్రమాలకు తోడ్పాటునందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం తాండవాసులు మాట్లాడుతూ అమ్మవారి ఆలయాన్ని సందర్శించి దేవాలయ అభివృద్ధికి విరాళం అందజేసిన ఏఎమ్‌సి మాజీ చైర్మన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటి సభ్యులు, తాండవాసులు అమ్రు దాదా , రాంలాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఆయుధ పూజ..



మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)ః విజయదశమి దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని మున్సిపల్ వాహనాలకు కమిషనర్ ప్రదీప్‌కుమార్ ఆద్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ మాజీ చైర్మన్ నరేందర్, మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పురుషోత్తం, అహ్మద్ షా ఖాన్, నాయకులు యాలల నరేష్, కిరణ్‌కుమార్, ముత్యాలు, రవికాంత్‌రెడ్డి, సిద్దప్ప, బీరప్ప, డి.ఈ. శివసాయి, డి.ఈ. సంజయ్, మేనేజర్ శ్రీధర్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా రైతు సేవా సహకార సంఘాల కృషి

**టీజీ క్యాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య**







తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( సెప్టెంబర్ 30) :రైతుల సంక్షేమానికి రైతు సేవా సహకార సంఘాలు ఎంతగానో కృషి చేస్తాయని టీజీ క్యాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు.సోమవారం తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం 53వ సర్వసభ్య సమావేశ కార్యక్రమాన్ని బ్యాంకు చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అధ్యక్షతన మన్నెగూడలోని జేఎంఆర్ గార్డెన్స్‌లో నిర్వహించారు. ఎఫ్ ఎస్ సీ ఎస్ ఏర్పడి 50ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘం మాజీ అధ్యక్షులను సన్మానించారు.ఈ సందర్బంగా సత్తయ్య మాట్లాడుతూ 2024- 25 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు రూ.5.04కోట్ల నికర లాభం ఆర్జించినట్లు వెల్లడించారు.ఖాతాదారులు సకాలంలో బకాయిలు చెల్లించడం వల్లే ఇది సాధ్యమైందని, ఇందుకోసం కష్టపడిన సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. రైతుల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో మున్సిపాలిటీ పరిధిలోని కోహెడలో ఐదు ఎకరాల భూమిని రైతుల కోసం సాధించామన్నారు.ఇక్కడ రైతుల సౌకర్యార్థం కోహెడలో గోడౌన్స్ నిర్మించామన్నారు.త్వరలోనే ధాన్యం ఆరబోసుకునేందుకు కల్లాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం మాజీ అధ్యక్షులు సంరెడ్డి బాల్ రెడ్డి, కొంతం మల్లారెడ్డి, పర్సన్ ఇన్‌చార్జ్ కమిటీ సభ్యులు కొత్త రాంరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి,డైరెక్టర్లు సామ సంజీవరెడ్డి, కొండ్రు స్వప్న శ్రీనివాస్, చాపల యాదగిరి, చెక్క లక్ష్మమ్మ, శీలం లక్ష్మమ్మ, జక్క కృష్ణారెడ్డి, సామ సత్యనారాయణ రెడ్డి,రాగన్నగూడ మాజీ సర్పంచ్ కందాడ లక్ష్మా రెడ్డి, బీజేపీ నాయకులు కందాల బలదేవరెడ్డి,ఎలిమినేటి నర్సింహా రెడ్డి, బచ్చిగళ్ల రమేష్, సంఘ సెక్రటరీ వై.రాందాస్ పాల్గొన్నారు.

# గజ వాహనంపై కొలువుదీరిన శ్రీలక్ష్మివెంకటేశ్వరుడు

–గోవింద నామస్మరణతో మార్మోగిన దేవాలయం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 30)ః చేవెళ్ల శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉదయం నుంచి పంచామృతాభిషేకం, పుణ్యవచన, రాత్రి మంగళహారతులు, సహస్ర దీపాలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి గజ వాహనంపై భక్తులకు దర్శనమివ్వడంతో ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణతో మర్మోగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు వామనాచార్యులు, కన్న, శ్రీపాద్, వాసుదేవచార్యులు, అనంత్, భక్తులు తదితరులు ఉన్నారు.

# ధస్యతండలో శరవేగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్: ( సెప్టెంబరు:29): మండల పరిధిలోని ధర్మా తండా గ్రామ పంచాయతీ లోని దస్యతండా లో శరవేగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పట్లావత్ పెంట మ్మ ఇళ్లు నిర్మాణంలో బాగంగా ఈ రోజు స్లాబ్ ప్రారంభ పూజా కార్యక్రమాల లో పాల్గొన్న మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు చంధునయక్, మండల కాంగ్రెస్ పార్టీ బి సి సెల్ అధ్యక్షుడు వెంకట్ రాములు, గాలి గూడ మాజీ సర్పంచ్ పాలమూరు యాదయ్య, ధర్మా తండా మాజీ సర్పంచ్ కుమారుడు మంగ్యానాయక్, గ్రామ ప్రసిడెంట్ పాండునాయక్, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్, గాలి గూడ గ్రామ అద్యక్షులు మల్లేశ్, అనిల్ నాయక్, చందర్ నాయక్, గోపాల్ నాయక్, బాలు నాయక్, రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నందివనపర్తి పంచాయతీ సిబ్బందికి బిఎన్ఆర్ ట్రస్ట్ దసరా కానుక



యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30): మండల పరిధి లోని నందివనపర్తి గ్రామ పంచాయతీ సిబ్బందికి బి ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి మంగళవారం 50,000 వేల రూపాయలు అందించారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ...దసరా పండుగ కానుకగా గ్రామ పంచాయతీకి, గ్రామ ప్రజలకు సేవలు అందిస్తున్న పంచాయతీ సిబ్బందికి తన వంతు చిరు కానుక నగదు అందించినట్లు తెలిపారు. అనంతరం పంచాయతీ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ బి ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎంబిబిఎస్‌లో సీటు సాధించిన బిజెపి మండల ఉపాధ్యక్షుడి కుమారుడు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 30): భారతీయ జనతాపార్టీ మాడ్గుల మండల ఉపాధ్యక్షులు ఎరుకలి కాటంగౌడ్, నాగమణి దంపతుల చిన్నకుమారుడు పృధ్వీరాజ్ ఎంబిబిఎస్‌లో సీటు సాధించాడు. మాడ్గుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతర గతి వరకు విద్యాభ్యాసం పూర్తిచేసిన పృధ్వీరాజ్ చిన్నతనం నుండే క్రమశిక్షణ, పట్టుదల, విద్యపట్ల మక్కువతో ముందుకు సాగి హైద్రాబాద్ కొత్తపేట్‌లోని నారాయణ కళాశాలలో పూర్తిచేసి నీట్ 2025లో ఉత్తమ ప్రతిభకబర్చి మహబూబ్‌నగర్ ప్రభుత్వ మెడికల్ కళశాలలో సీటు సాధించాడు. ఈమేరకు పృధ్వీరాజ్ కు మెడికల్ సీటు దక్కడం పట్ల మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బిజెపి, బిజెపి మోర్చాల నాయకులతో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు ఆనందం వ్యక్తం చేస్తూ బిజెపి మండల ఉపాధ్యక్షులు కాటంగౌడ్ దంపతులను, పృధ్వీరాజ్ ను అభినందించారు.

# ధీర్ఘ కాలిక రుణాలు సకాలంలో చెల్లిస్తే 25శాతం రాయితి...

- 7500 బస్తాల యూరియ రైతులకు పంపిణి చేశాం
- లాభాల బాటల్లో పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం
- సహకార సంఘం చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి



పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)ః
ధీర్గకాలిక రుణాలు కట్టని రైతులు సకాలంలో చెల్లిస్తే 25 శాతం రాయితి ఇవ్వడం జరుగుతుందని పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం 49వ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅథితిగా హజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రం అంతట యూరియ కోరత వల్ల సకాలంలో రైతులకు యూరియ అందచేయేదన్నారు. అయిన పెద్దేముల్ మండల రైతులకు 7500 బస్తాల యూరియ అందచేయడం జరిగిందన్నారు.రైతులు తీసుకున్న మొండి బకాయిలు (ధీర్టకాలిక) రుణాలు సకాలంలో చెల్లిస్తే బ్యాంకు నుండి రైతులకు 25శాతం రాయితి ఇవ్వడం జరుగుతుందన్నారు.యల్‌టీ రుణాలు తీసుకోని మొండి బకాయి రైతులకు కూడ రాయితి వర్థిసుందని తెలియచేశారు. ప్రస్తుతం రైతు సేవా సహకార సంఘం లాభాల బాటల్లో కొనసాగుతుందన్నారు. సుమారు రూ.5కోట్ల వరకు రైతులకు రుణాలు అందచేయడం జరిగిందన్నారు. తాండూరు ఎస్‌బీఐ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ చైర్మన్ చోరువతో ప్రతి రైతుకు పంట రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు తీసుకున్న పంట రుణాలు సకాలంలో చెల్లించకపోతే బ్యాంకు మూతపడే అవకాశం ఉందన్నారు. మొండి బకాయి రైతులు వెంటనే రుణాలు చెల్లించాలన్నారు. పంట రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లిస్తే బ్యాంకు అభివృద్ధితో పాటు పంట రుణాలు సకాలంలో అందచేయడం జరుగుతుందన్నారు. మంబాపూర్, పెద్దేముల్‌తో పాటు పలు గ్రామాల రైతులు మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టె రైతులకు యూరియతో పాటు బ్యాంకుల్లో కనీస వసతులు లేకపోవడం ఎంత వరకు న్యాయ మంటున్నారు. గతంలో ఎరువులతో పాటు విత్తనాలు కూడ సకాలంలో అందచేసేదని పలువురు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం మేనేజర్ మురళీగౌడ్, పాలక వర్గం సభ్యులు కోహర్ రవి శంకర్, దస్తప్పతో పాటు సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# పెద్దేముల్‌లో 2న మహత్మాగాంధీ విగ్రహవిష్కరణ

- ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి రాక
- విగ్రహ దాత పద్మ – జితేందర్‌రెడ్డి

పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)ః
అక్టోబర్ 2న పెద్దేముల్ మండల కేంద్రంలో జాతిపిత మహత్మాగాంధీ విగ్రహవిష్కరణ జరుగు తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్, వర్కింగ్ ప్రసిడెంట్ సందుల ప్రవీన్ కుమార్ మంగళ వారం తెలియచేశారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 2న మండల కేంద్రంలో మధ్యాహ్నం 1గంటకు ప్రారంభం అవుతుందని, ఈ కార్య క్రమానికి ముఖ్య అథితిగా తాండూరు శ్యాసన సభ్యులు బుయ్యని మనోహర్‌రెడ్డి హజరుకానున్నా రన్నారు. పెద్దేముల్ మండల నాయకులు, యువకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్దేముల్ గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గోని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

గత ఏడాది పెద్దేముల్ గ్రామానికి చెందిన తాండూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఎస్. పద్మ-జితేందర్‌రెడ్డిలు జాతిపిత మహత్మాగాంధీ విగ్రహన్ని కోత్తగా ఏర్పాటు చేస్తానని గ్రామ పెద్దలకు హమి ఇచ్చారు. వారు ఇచ్చిన మాట ప్రకారం అక్టోబర్ 2న మహత్మాగాంధీ విగ్రహ అవిష్కరణ చేయనున్నారు.



# గిర్మాపూర్ బస్తీ ఆధ్వర్యంలో ఘనంగా ఆర్‌ఎస్‌ఎస్ విజయదశమి ఉత్సవం

- ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్దోత్సవ వేళ ఉత్సాహభరిత వేడుకలు
- యువతకు పిలుపునిచ్చిన బాటికాడి హనుమంతు



మేడ్చల్, మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 30)
మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని గిర్మాపూర్ గ్రామంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది ఉత్సవ ప్రత్యేకత ఏమిటంటే, ఆర్‌ఎస్‌ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి కావడం. ఈ శతాబ్దోత్సవ సందర్భంలో గిర్మాపూర్ బస్తీ పరిధిలో విజయదశమి వేడుకలను ఉత్సాహభరితంగా జరిపారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రాంత క్రీడా భారతీ సంయోజక్ బాటికాడి హనుమంతు పాల్గొని ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. ఆయన మాట్లాడుతూ "ప్రతి వ్యక్తి నిర్మాణమే సమాజ నిర్మాణానికి పునాది. నైతికత, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగితేనే సమాజం శ్రేయోభిలాషిగా మారుతుంది. యువత విశేషంగా ముందుకు వచ్చి ఆర్‌ఎస్‌ఎస్ లో చేరి దేశ రక్షణ, హిందుత్వ పరిరక్షణ కోసం పాటుపడాలి. అప్పుడే దేశం సుభిక్షంగా, సురక్షితంగా మారుతుంది" అని పిలుపునిచ్చారు.

విజయదశమి సందర్భంగా బస్తీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

# దుర్గా మాతగ తుల్జా భవాని మాత

పెద్దేముల్,మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 30)ః
పెద్దేముల్ మండల పరిదిలోని పెద్దేముల్‌తండాల్లో తుల్జా భవాన్ని దేవాలయంలో షరణు నవ రాత్రి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎనమిదవ రోజు తుల్జా భవాన్ని మాతకు దుర్గా మాతగ అవతరించి పూజారి రాజు పంతులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. నవ రాత్రులో భాగంగా తుల్జా భవాన్ని అమ్మవారిని సరస్వతి దేవిగ అవతార మెత్తించారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించటం జరుగుతుందని పూజారి రాజు పంతులు తెలియచేశారు. 10 సంవత్సరాల నుండి నవ రాత్రుల ఉత్సవాల కార్యక్రమం తుల్జా భవాన్ని దేవాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామస్థులు, భక్తులు వచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గోనడంతో పాటు, నవ రాత్రులో భాగంగా ప్రత్యేక పూజలు చేయించుకోవచ్చని పూజారి పంతులు భక్తులకు తెలియచేశారు. 2016 సంవత్సరంలో తుల్జా భవాని మాత దేవాలయంను నిర్మాంచారు. అప్పటి నుండి నవ రాత్రి ఉత్సవాలతో పాటు శ్రావణ మాసం పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు ఎవరైన ఈ కార్యక్రమంలో పాల్గోని తీర్థ ప్రసాదాలు స్వీకరించ వచ్చని రాజు పంతులు తెలియచేశారు.



### రేపు శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో

# దసరా పండుగ వేడుకలు...

### అన్నీ ఏర్పాట్లు చేస్తున్న అర్చకులు



**తాండూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30):** తాండూరు పట్టణ సమీపంలోని అంతారం గ్రామ శివారులోని దస్తగిరి పేట్ (చంద్ర గిరి)లో వెలసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో రేపు గురువారం నాడు దసరా పండుగ వేడు కలు జరుపనున్నారు. రేపు గురువారం సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో విజయదశిమి, అశ్వ వాహన సేవ, శమీ పూజ కార్యక్రమం చేపట్టానున్నట్లు ఆలయ అర్చకులు, ధర్మ కర్త పురందరా చార్య శుక్ర వార్ పేర్కొన్నారు. దసరా ఉత్స వాల్లో భాగంగా శ్రీవారికి మహా మంగళ హారతిచేపట్టి, తీర్థప్రసాదాలు ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు. శ్రీవారి సేవలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందగలరు అని శుక్ర వార్ పేర్కొన్నారు.

### నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు తప్పనిసరి

- ఎస్ఐ రమేష్ కుమార్



సీసీ కెమెరాల ఏర్పాటుకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)**
నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు తప్పనిసరి అని కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని పుట్టపహాడ్ గ్రామంలో మంగళవారం సీసీ కెమెరాల ఏర్పాటుపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసుల తో సమానమని, సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగప డతాయని తెలిపారు. గ్రామంలోని ప్రధాన రహదారులు చౌరస్తాలో ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ పెద్దలు, దాతలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత...

- రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)**
ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలోని అంగడి బజార్‌లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గామాతకి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులు ఆనందంగా ఉన్నప్పుడే

# స్వచ్ఛ మున్సిపాలిటీ సాధ్యం

● చామకూర మల్లారెడ్డి



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)** : పారిశుధ్య కార్మికులు సంతోషంగా ఉన్నప్పుడే మున్సిపాలిటీ పరిశుభ్రంగా ఉంటుంది. దీంతో ప్రజలు ఆరోగ్యంగా జీవించగలరని మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని పోచారం గ్రామంలో, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎస్.వై.ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇస్మాయిల్ ఖాన్ గూడ, యంనంపేట్, అన్నోజిగూడ, పోచారం, నారపల్లి, చౌదరిగూడ, వెంకటాపూర్, కొర్రెముల, ప్రతాప్ సింగారం, కాచవాని సింగారం గ్రామాలకు చెందిన మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు వస్త్రాలు అందజేశారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్లారెడ్డి స్వయంగా కార్మికులకు నూతన వస్త్రాలు అందించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ దసరా పండుగను పారిశుధ్య కార్మికులు ఆనందంగా జరుపుకోవడానికి సందీప్ రెడ్డి వస్త్రాలతో పాటు ఖర్చులకు నగదు అందించడం అభినందనీయమైన చర్య అని తెలిపారు. దాదాపు 500 మంది కార్మికులకు నూతన వస్త్రాలు అందజేశారు.



ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, పీర్జాదీగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, ఎస్.వై.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ సామల యాదిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, మండల పార్టీ అధ్యక్షుడు నాగులపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మెట్టు బాల్ రెడ్డి, సింగిరెడ్డి సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ ఓరుగంటి వెంకటేష్ గౌడ్, నాయకులు సామల బుచ్చిరెడ్డి, బద్దం జగన్ మోహన్ రెడ్డి, సుర్వి శ్రీనివాస్ గౌడ్, బొడ్డు నాగార్జున, నీరుడి శ్రీనివాస్, కందుల నవీన్, ఎస్-ఎస్ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మాటలు కోటలు దాటుతాయి... పని గడప దాటదు...

● మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి

● నవాబు పేట్ బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న సబిత

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30):** రాష్ట్రంలోని అధికారంలో ఉన్న ప్రభుత్వం మాటలు కోటలు దాటుతాయని, పని మాత్రం గడప దాటడం లేదని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం వికారాబాద్ జిల్లా, నవాబుపేట మండల బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ.., ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడుస్తున్న కోతలు తప్పా అభివృద్ధి శూన్యమని ఏద్దేవా చేశారు. వంద రోజుల్లో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని



ప్రజలను నమ్మించి ఓట్లు దండుకుని గద్దెనెక్కిన ప్రభుత్వం మాయమాటలతో ప్రజలను మభ్య పెడుతూ కాలం గడుపుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్, బిసి కమిషన్ మాజీ సభ్యుడు ఎన్.శుభప్రద్ పటేల్, రాష్ట్ర విద్య మౌళిక వసతుల కల్పన కార్పొరేషన్ మాజీ చైర్మన్ జి.నాగేందర్గౌడ్, జడ్పి మాజీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే కాలే యాదయ్య కోసం స్టేజీపైన ఖాళీగా పెట్టిన కుర్చీ .......**

నవాబుపేట మండల బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి చేవెళ్ల ఎమ్మెల్యేగా గెలుపొందిన కాలే యాదయ్య, తరువాత కాంగ్రెస్ పార్టీలో యాదయ్య చేరారు. మాజీమంత్రి సబితారెడ్డి పాల్గొన్న బిఆర్ఎస్ సమావేశంలో స్టేజీపైన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కోసం కూర్చీగా ఖాళీగా ఉంచారు.

## అమ్మవారి అనుగ్రహంతో ప్రజల చల్లగా ఉండాలి



కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 30):
అమ్మవారి అనుగ్రహంతో ప్రజలం దరు చల్లగా ఉండాలని నాయకులు మండల కృష్ణ ఆకాక్షించారు. కందుకూరు మండలంలోని కొత్తూరులో ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారికి కుటుం బ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. శరన్నవరాత్రులలో భాగంగా మంగళవారం దుర్గమాత అమ్మవారుగా భక్తులు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా కృష్ణ మాట్లాడుతూ...దేవి నవరాత్రులలో వివిధ అలంకారాలతో భక్తులకు కోరిన కోరికలు తీర్చే దేవతగా కొలువుదీరుతారని ఆయన అన్నారు. భక్తులు భక్తి శ్రద్ధలతో పూజిస్తే అమ్మవారి ఆశీస్సులు కలుగుతాయని అన్నారు. పూజా కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పోగులేటి శ్రీనివాస్ రెడ్డినీ మర్యాద పూర్వకంగా కలిసిన తుప్పలి మోనికా రాణి



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)** రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కుల్కచర్ల గ్రామానికి చెందిన తుప్పలి మోనికా రాణి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ వన్ ఫలితాలలో ఉత్తీర్ణత సాధించి స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్లో జిల్లా రిజిస్టర్‌గా నియమితులైన సందర్భంగా మంత్రిని మర్యాదపూర్వక కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మారుమూల ప్రాంతం నుండి గ్రూప్ వన్ ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించడం అభినందనీయమని అన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలి

● శంషాబాద్ డీసీపీ రాజేష్

● కేశంపేట పోలీస్‌స్టేషన్ ఆకస్మిక తనిఖీ



**కేశంపేట పోలీస్‌స్టేషన్‌లో సిబ్బందితో మాట్లాడుతున్న శంషాబాద్ డీసీపీ రాజేష్**

**కేశంపేట, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 30):** కేశంపేట మండలంలోని గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు కృషి చేయాలని శంషాబాద్ డీసీపీ బి.రాజేష్ అన్నారు. మంగళవారం ఆయన కేశంపేట పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో సిబ్బందితో మాట్లాడి ప్రతి ఒక్కరు విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. నేరాలను నియంత్రించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం స్టేషన్‌లో రికార్డులను, పెండింగ్ విచారణలను పరిశీలించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వ నిభంధనలను పకడ్బందిగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ, సీఐ నరహరి, ఎస్ఐ రాజ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## పంటల నమోదు తప్పని సరిగా చేయించుకోవాలి

– జిల్లా వ్యవసాయాధికారిణి ఉష



**రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారిణి ఉష**

**కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 30):**
రైతులందరూ తాము వేసిన పంటలను తప్పని సరిగా నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారిణి ఉష సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం, మన గ్రోమోర్ కేంద్రాన్ని, పిఏసిఎస్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లోని రికార్డులను పరిశీలించారు. కొందుర్గు మండలంలో యూరియా పంపిణి చేసిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు కావలసిన యూరియాను అందుబాటులో ఉంచుతామని అన్నారు. రైతులు తమ పంటలను నమోదు చేసుకోవాలని, తద్వారా వాటిని అమ్మె సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. జిల్లా వ్యవసాయాధికారిణి వెంట మండల వ్యవసాయాధికారి సురేష్ రెడ్డి, ఏఈవోలు ఉన్నారు.

# కలెక్టరేట్‌లో ఉత్సాహంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

● గౌరమ్మకు పూలతో పూజలు, పాటలతో సందడి





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ సెప్టెంబర్, 30):**
భాద్రపద మాస అమావాస్య రోజున ఎంగిలి బతుకమ్మతో ప్రారంభమై, ఆశ్వయుజ మాస దుర్గాష్టమి రోజున సద్దుల బతుకమ్మతో సత్కారం పొందే బతుకమ్మ పండుగను మంగళవారం రోజు మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్ ప్రాంగణంలో అధికారులు, సిబ్బంది, మహిళా ఉద్యోగులు ఘనంగా జరుపుకున్నారు. ప్రకృతి ప్రసాదించిన వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి, గౌరమ్మకు పూజలు చేసి, ఆటాపాటలతో ఆనందంగా పాల్గొని సంబరాలను జరుపుకున్నారు. సుఖదుఃఖాలను పాటల రూపంలో వ్యక్తపరుస్తూ బతుకమ్మ చుట్టూ చేరిన ఉద్యోగులు పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. ఈ కార్యక్రమంలో పీడీ-డీఆర్డీఓ సాంబశివ రావు, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ వినోద్ కుమార్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శివ ప్రసాద్, డీఐఈవో కిషన్, డివైఎస్ఓ వై. దామోదర్ రెడ్డి, గ్రౌండ్ వాటర్ విభాగం హరీష్ బాబు, డివిఏహెచ్ఓ డాక్టర్ జి. ప్రభురాజ్ తో పాటు కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## అన్నోజిగూడ మిరళంకుంట బతుకమ్మ ఘాట్ వద్ద
# ఘనంగా సద్దుల బతుకమ్మ



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30) :
పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ మిరళం కుంట బతుకమ్మ ఘాట్ వద్ద సోమవారం సద్దుల బతుకమ్మ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. బారి సంఖ్యలో మహిళలు బతుకమ్మలు ఎత్తుకెళ్లి ఘాట్ వద్ద సమర్పించారు. సంప్రదాయ బతుకమ్మ పాటలతో, విద్యుత్ దీపాల కాంతులతో ఘాట్ ప్రాంగణం దద్దరిల్లింది. వర్ణరంజిత పూలతో అలంకరించిన బతుకమ్మలు అందరినీ ఆకట్టుకోగా, మహిళలు పాడిన బతుకమ్మ పాటలు, వినిపించిన తాళాలు ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## అన్నోజిగూడ గాయత్రి ఆలయంలో మహిషా సురమర్ధినిదేవి అలంకరణలో అమ్మవారి దర్శనం



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30) : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ గాయత్రి ఆలయంలో మంగళవారం శరన్నవారాత్రి ఉత్సవాల 9వ రోజు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారు మహిషాసురమర్ధినిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతి రోజు నిర్వహించే నవ చండీ యాగంను ఈ సందర్భంలో నిర్వాహకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, నాబోతు సిద్ధి రాములు గుప్తా, చెన్నమనేని వెంకట్రావు, మోహన్ రావు, పానుగంటి నర్సింహారావు, గాలి బిక్షపతి, వేణుగోపాల్ శర్మ, రాంమూర్తి, కార్తీక్ పంతులు, కౌశిక్ పంతులు, వినీల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజన్స్‌కి
# పోలీసుల భరోసా




**కీసర,మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 30):** మనకోసం శ్రేమించిన వారికోసం మన సంరక్షణ పేరిట రాచకొండ కమిషనరేట్ నూతన తీసుకువచ్చిన వినూత్న కార్యక్రమం ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తుంది. రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు కీసర సిఐ ఆంజనేయులు కీసరలోని సీనియర్ సిటీజన్స్‌ని కలసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సీనియర్ సిటీజన్స్‌కి అవసరమైన అన్ని సేవలను చర్యపరమైన సేవలు అందిస్తామని తెలియజేశారు. బిఎన్ ఎస్ చట్టం 144 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రుల ఆలనాపాలనా పట్టించుకోకపోయిన, ఆహారం పెట్టకపోయిన, వారిని వేదనకు గురి చేసిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సై నాగరాజు పాల్గొన్నారు.

## తాండూరులో ఇద్దరు తాజా మాజీ ఎమ్మెల్యేలు భేటీ రాజకీయల గురించి ఇద్దరి మధ్యచర్చ



ఇద్దరి మాజీ ఎమ్మెల్యేల భేటీ.

**తాండూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30):** వికారాబాద్ జిల్లా తాండూరులో మంగళవారం నాడు ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే ఎం. నారాయణ రావు లు భేటీ అయ్యారు.మండల కేంద్రమైన బషీరాబాద్ లోని నారాయణ రావు నివాసానికి పైలెట్ రోహిత్ రెడ్డి వెళ్లి రావు ను కలిశారు.ఇద్దరి మధ్య సుదీర్ఘాంగా రాజకీయ ల గురించి చర్చ సాగింది కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యేతో బీ ఆర్ ఎస్ పార్టీకి చెందిన తాజా మాజీ ఎమ్మెల్యే కలువడంతో రాజకీయాల్లో రక రకల చర్చ సాగుతుంది.

## జోడీమెట్ల వద్ద నాలా పరిశీలించిన హైడ్రా సీఐ సైదులు



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30) :** పోచారం మున్సిపాలిటీ పరిధిలోని జోడీమెట్ల చౌరస్తా వద్ద నాలాను మంగళవారం హైడ్రా సీఐ సైదులు మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నాలా సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం. ఎవరు కబ్జాలు చేసినా ఉపేక్షించేది లేదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సామల బుచ్చిరెడ్డి, ఆకిటి కృష్ణారెడ్డి, గవ్వల రాములు, శ్రీనివాస్, రవికుమార్, ఆకిటి భరత్ రెడ్డి, సామల నివాస్ రెడ్డి, కూర రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పూజల్లో పాల్గోన్న మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి



పూజ కార్యక్ర మంలో పాల్గోనన మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)ః పెద్దేముల్ మండల కందనెల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ బలరాం మంగళవారం నవ రాత్రుల పూజ కార్యక్రమంలో భాగంగా మిషన్‌లకు పూజలు నిర్వహించారు. అందుల్లో భాగంగా తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి పూజ కార్యక్రమంలో పాల్గోన్నారు.ఆయనతో పాటు మండల నాయకులు రుక్మాపూర్ రమేష్ కుమార్, మారేపల్లి వెంకటరెడ్డి, పెద్దేముల్ చందర్ (ముదిరాజ్), మన్‌సాన్‌పల్లి రవి నాయక్, మారేపల్లితండా మాజీ సర్పంచ్ పాండు నాయక్, శ్రీనివాస్‌రెడ్డి తో పాటు తదితరులు పాల్గోన్నారు.

## శ్రీగాయత్రి మహాక్షేత్రంలో దుర్గ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



శామీర్ పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 29) మేడ్చల్ జిల్లా తూము కుంట మున్సిపాలిటీ పరిధిలోనిశ్రీ గాయత్రి మహాక్షేత్రంలోఘనంగా శరన్నవరాత్రోత్స వాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆలయ వ్యవస్థాపకులు, వాక్ బ్రహ్మ, శిష్యజనో ద్ధారక డాక్టర్ ఎస్ వి ఎల్ ఎన్ మూర్తి ఆధ్వర్యంలో అమ్మవారిని దుర్గ దేవిగా అలంకరించి దర్శనమిచ్చారు. మంగళవారం తొమ్మిదవ రోజు న ఉదయం గణపతి పూజ, అనంతరం అమ్మవారికి ఉపనిషత్పూర్వక అభిషేకము,మహాన్యాన పూర్వకపూర్వక ఏకాదశ రుద్రాభిషేకంతీర్థప్రసాద వితరణ చేశారు. సాయంత్రం వేదస్వస్తి, హారతి, మంత్రపుష్పము తీర్థ ప్రసాద వినియోగం జరిపారు. ఈ పూజల్లో ఉమ్మడి శామీర్ పేట మండలంభక్తులతో పాటు నగరానికి చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికిపూజలు నిర్వహించారు.

## శ్రమజీవి పార్టీపై షోకాజ్ నోటీసులు...

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29):

గత ఆరు సంవత్సరా లుగా జరిగిన లోక్‌సభ, రాష్ట్ర శాసనసభ లేదా ఉపఎన్నికల్లో ఏ అభ్యర్థినీ పోటీకి నిలపని శ్రమజీవి పార్టీపై ఎన్నికల కమిషన్ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఎన్నికల కమిషన్ రికార్డుల ప్రకారం, పార్టీ ఎన్నికల్లో ఎలాంటి చురుకైన పాత్ర పోషించలేదని గుర్తించి, ఈ పార్టీని రిజిస్టర్డ్ అన్‌రికగ్నైజ్డ్ పార్టీల జాబితా నుండి తొలగించాలని ప్రతిపాదిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి చర్యలు ప్రారంభించారు. ఈ క్రమంలో పార్టీ అధ్యక్షుడు లేదా ప్రధాన కార్యదర్శి అఫిడవిట్‌తో పాటు అవసరమైన ఆధార పత్రాలను అక్టోబర్ 8లోపు ముఖ్య ఎన్నికల అధికారి, తెలంగాణ గారికి సమర్పించాలని ఆదేశించారు.గడువులోగా సమాధానం రాకపోతే, ఆ పార్టీ ఇకపై ఏమీ చెప్పలేదని భావించి, ఎన్నికల కమిషన్ తగిన ఉత్తర్వులు జారీ చేస్తుందని స్పష్టంచేశారు.

# అన్నా... గీ రిజర్వేషన్లు ఏందే... గిట్ల జేసే...

కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 30): అన్నా... గీ రిజర్వేషన్లు ఏందే.. గిట్ల జేసే... అంటూ కొందుర్గు మండల కేంద్రంలో ఎక్కడ చూసినా.. రిజర్వేషన్లపై చర్చ సాగుతుంది. మండల కేంద్రంలోని ఓ చిన్న చాయ్ హోటల్ లో జరిగిన చర్చను పరిశీలిద్దాం... నమేస్తే ఎంకటన్న, ఆ నమస్తే సాయన్న, బాగున్నావే... బాగున్నా... ఆ సత్యయ్య మావ మా ఎంకటన్నకు ఓ చాయ్ ఇయ్యో అంటూ సాయన్న హోటల్ యాజమాని సత్యయ్యకు చెప్పాడు. ఎంకటయ్య, సాయన్న చాయ్ తాగుతుండగా అక్కడికి శేఖర్ వచ్చాడు. ఇంకో చాయ్ ఇయ్యమని సాయన్న సత్యయ్యకు చెప్పాడు. ముగ్గురు చాయ్ తాగుతున్నారు. ఏం ఎంకటన్న ఎంపిటీసీ, సర్పంచ్ ఎలచ్చన్లు వస్తున్నాయంట గదనే.. నీ కేమైనా తెలుసా అంటూ శేఖర్ వెంకటయ్యను అడిగిండు.. ఆ తెలిసింది తమ్మి... గట్ల మెల్లగా అంటున్నవేందే.. అంటూ శేఖర్ అడిగాడు. ఏం జేయాలే తమ్మి... నీకు తెలువందేమున్నది.. పదేండ్లు అయో అధికారం లేక...ఎమ్మెలే ఎలచ్చన్లు అయినాక గీ సర్పంచ్ ఎలచ్చన్లు వస్తాయను కున్న గదా... అవును అంటూ శేఖర్ అన్నాడు. గిపుడు, అప్పుడు అంటూ సంవత్సరం పైనే గడిచిపాయో ... గిప్పుడు సర్పంచ్ ఎలచ్చన్లంటూ రిజర్వేషన్లు ఇచ్చింద్రు గదా... అవును అని శేఖర్ అన్నాడు. నేను సర్పంచ్ అయిదామంటే రిజర్వేషన్ లేదంటా... ఏం జేయాలో సమజ్ అయితలేదని వెంకటయ్య విచారంగా చెప్పాడు. అరే గట్ల ఎట్ల అయితదే అన్నా... నీవు సర్పంచ్ గాక పోతే ఎట్లనే.. మాకు పరేషాన్ అయితదే అన్నా... అంటూ శేఖర్ వెంకటయ్యతో అన్నాడు. అప్పటి నుంచి ఊల్లో మంచికి, చెడుకు నీవే సాద్దార్‌జేస్తున్నవాయో.. గిప్పుడు నీవు సర్పంచ్ గానంటే ఎట్లనే అంటూ శేఖర్ ప్రశ్నించాడు. నాకు గదే పరేశాన్ ఉన్నది తమ్మి... ఏం జేయాలో తెల్వడం లేదు. ఉన్న పైసల్ కర్సు అయో, పదవి వచ్చేటట్లు లేకపాయే...ఏం జేస్తాం అంటూ వెంకటయ్య అక్కడి నుంచి మెల్లగా ఇంటికి బయలుదేరాడు. విచారంగా వెంకటయ్య అక్కడి నుంచి వెళ్లడంతో శేఖర్ సాయన్నతో మాట్లాడాడు. అన్నా... నీ పరిస్థితి ఏందన్నా అంటూ శేఖర్ సాయన్నను ప్రశ్నించాడు. నాకు రిజర్వేషన్ ఉంది కానీ... కానీ ఎందన్నా అంటూ శేఖర్ ప్రశ్నించాడు. నాకు మద్దతు ఇచ్చెటోల్లు కావాలే.. పైసల్ గూడా ఉండాలే... నీ కేందన్న ఊల్లో మంచోడు అనే పేరుంది, రిజర్వేషన్ కూడా ఉంది. పోటీ చేయి అంటూ శేఖర్ అన్నాడు. సరే శేకర్ సుద్దాం ఏం అయితదో అంటూ మూడు చాయిల పైలలిచ్చి సాయన్న అక్కడి నుంచి వెళ్లాడు. ఇలాంటి చర్చలు ప్రతి ఊరిలో జరుగుతునే ఉన్నాయి. రిజర్వేషన్లు తమకు అనుకూలంగా రాని నాయకులు చాలా మంది నిరాశలో ఉన్నారు. రిజర్వేషన్లు అనుకూలంగా వచ్చిన వారు ఇప్పటి నుంచే తాము గెలిచేందుకు వ్యూహాలు సిద్దం చేసుకుంటూన్నారు. ముందుగా ఎంపిటీసీ ఎన్నికల్లో గెలవకపోతే... ఆ తరువాత సర్పంచ్ ఎన్నికలు ఎలాగు ఉన్నాయి కదా అంటూ చర్చించుకుంటున్నారు. పోటికి సిద్దంగా ఉన్న వారు దసరా పండుగ సందర్భంగా ఇప్పటి నుంచే దావత్‌లు ఇస్తున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పై హైకోర్టు తీర్పు ఎలా వస్తుందో వేచి చూద్దాం అంటూ మరి కొంత మంది ఆశావహులు పునరాలోచనలో పడ్డారు.

# అంగన్వాడీలో ఆహార విలువల పోషణ మాసం కార్యక్రమం



బాలాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30): సెక్టర్ నాదర్గుల్, ప్రశాంత్ నగర్ ఫేస్1 అంగన్వాడి సెంటర్లో ఆహార విలువల పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 33వ డివిజన్ నాదర్గుల్ సెక్టర్ లోని సూపర్వైజర్ జ్ఞాన కుమారి ఆధ్వర్యంలో ప్రశాంత్ నగర్ ఫేస్-1 అంగన్వాడి సెంటర్లో ఆహార విలువల పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ... వయసుకు తగ్గ చిన్నపిల్లలు ఎత్తులు, బరువులు, ఆహార విలువలు చిరుధాన్యాలు, కూరగాయలు నాణ్యతగా ఉండేటట్లు తల్లులకు అవగాహన కల్పిస్తామన్నారు. కిషోర బాలికలు, గర్భిణీ బాలింతలు, తల్లుల రక్తహీనత గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా సూపర్వైజర్ జ్ఞాన కుమారి మహిళలతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ నగర్ అంగన్వాడి టీచర్ ఏ సంగీత, సుకన్య, సరోజ, అరుణ, కవిత, సరోజ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కోలన్ శంకర్ రెడ్డి బృందం



బాలాపూర్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30):బీజేపీ రాష్ట్ర సీనియర్ నేత బాలాపూర్ చెందిన కోలన్ శంకర్ రెడ్డి తన బృందంతో కలిసి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను నిన్న సాయంత్రం కరీంనగర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు కే. గౌరీశంకర్, జోరాల ప్రభాకర్, బి. రాజీ రెడ్డి, కాశెట్టి కుమార్, రవికుమార్, రాజేందర్ రెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్టెల్ బిజినెస్ స్విఫ్ట్ నావిగేషన్‌తో తొలి నెక్స్ట్-జెన్ స్పేషియల్ ప్రిసిషన్ సొల్యూషన్ భాగస్వామ్యం

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఎయిర్టెల్ బిజినెస్, ఖచ్చితమైన లోకేషన్ టెక్నాలజీలో అగ్రగామి సంస్థ స్విఫ్ట్ నావిగేషన్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుంది? ఈ భాగస్వామ్యంతో, భారతదేశపు తొలి ఎఐ/ఎంఎల్ ఆధారిత, క్లౌడ్-ఆధారిత లోకేషన్ సర్వీస్ %-% ఎయిర్టెల్-స్కైలార్క్ ప్రీసైజ్ పొజిషనింగ్ సర్వీస్ ప్రారంభించబడుతోంది? ఈ సేవ సాధారణ జీఎన్ఎస్-ఎస్ గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ తో పోలిస్తే ఖచ్చితత్వాన్ని 100 రెట్లు మెరుగుపరుస్తుంది. అనేక రంగాలు ఈ ఖచ్చితమైన సేవ వలన లాభపడతాయి.

# మద్యం మత్తులో స్నేహితుడి హత్య



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)మద్యం మత్తులో స్నేహితుడిని హత్య చేసిన ఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని కోకాపేట్ డబుల్ బెడ్ రూమ్ నివాసాల్లో జరిగింది. నార్సింగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోకాపేట్ లోని డబుల్ బెడ్ రూమ్ నివాసాల్లో ఉంటున్న కాషారం యాదగిరి వయసు 24 సం. వృత్తి వెల్డింగ్ పని చేస్తుంటాడు అని తెలిపారు. కోకాపేట లోని అతని స్నేహితులు కలిసి సోమవారం రాత్రి మద్యము సేవించుచుండగా. మంగళవారం తెల్లవారుజామున రెండు గం సమయంలో స్నేహితుల మధ్య జరిగిన ఘర్షణలో యాదగిరిని అతని స్నేహితులు చాకుతో పొడిచి చంపినట్లుగా ప్రాథమిక విచారణలో తెలిసిందని వెల్లడించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించామని అన్నారు.

# చేవెళ్లలో సద్దుల బతుకమ్మ సంబరాలు





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 30)ః చేవెళ్ల మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మను కొలుస్తూ దుర్గామాత మండపాలు, ఆలయాల్లో ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను ఉంచి అటాపాటలు, కోలాట నృత్యాలతో అలరించారు. అనంతరం సమీప చేవెళ్ల శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలోని పుష్కరిణిలో, గ్రామాల్లోని చెరువులు,కుంటల్లో నిమజ్జనం చేసి మొక్కులు తీర్చుకున్నారు.

## అన్నదానం నిర్వహించిన భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ సభ్యులు



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా మంగళవారం హైదర్ షాకోట్ కపిలానగర్ ఆంజనేయ స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ సభ్యులు.



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30) సద్దుల బతుకమ్మ పండుగను తిరుమల హిల్స్ కాలనీలో ఘనంగా నిర్వహించిన స్థానిక మహిళలు.

# దక్షిణాది ఆధిపత్యంతో భారతీయ సినిమా కొత్త సమతుల్యత సాధించిందని ఐఎండిబి నివేదిక

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతీయ సినిమా ఇక ఒకే పరిశ్రమలా పరిణామం చెందిందని ఐఎండిబి తాజా నివేదిక స్పష్టం చేసింది. భారతీయ సినిమా (2000, 2025) పేరుతో విడుదలైన ఈ నివేదికలో గత 25 ఏళ్లలో భారతీయ సినిమాలు సాధించిన మార్పులు, విజయాలు, ప్రేక్షకుల అభిరుచుల దిశా మార్పులు, దక్షిణాది పరిశ్రమల ఎదుగుదల వంటి అంశాలను విపులంగా వివరించింది. 250 మిలియన్లకుపైగా నెలవారీ వినియోగదారుల అభిప్రాయాల ఆధారంగా, 9.1 మిలియన్లకు పైగా యూజర్ రేటింగ్‌లతో రూపొందించిన ఈ విశ్లేషణలో భారతీయ సినిమా కొత్త సమతుల్యతను సృష్టించిందని తేల్చింది.

2015లో బాహుబలి: ది బిగినింగ్ సాధించిన విశేష విజయంతో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ చిత్రాలు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాయి. 2015, 2024 మధ్య ఐఎండిబి టాప్ 50 జాబితాలో 19 దక్షిణాది సినిమాలు చోటు చేసుకోవడం, వాటిలో తెలుగు సినిమాలే తొమ్మిది దక్కించుకోవడం ఒక పెద్ద మలుపుగా నిలిచింది. 2005, 2014 మధ్య కేవలం ఐదు దక్షిణాది సినిమాలు మాత్రమే ఎంపిక కావడం ఈ మార్పు వేగాన్ని స్పష్టం చేసింది. 2020, 2024 కాలంలో టాప్ 5లో నిలిచిన సినిమాల్లో పుష్ప: ది రైజ్ (తెలుగు), ఆర్ఆర్ఆర్ (తెలుగు), సూరరై పోట్రు (తమిళం), జైభీమ్ (తమిళం), కేజిఎఫ్ చాప్టర్ 2 (కన్నడ), కాంతారా (కన్నడ), విక్రమ్ (తమిళం) ప్రధానంగా నిలిచాయి. 2022 నాటికి టాప్ 5 భారతీయ చిత్రాల్లో నాలుగు హిందీయేతర భాషల్లో ఉండటం గణనీయమైంది. భాష ఇకపై అడ్డంకి కాకుండా ఒక ప్రత్యేక శైలిగా మారిందని నివేదిక తెలిపింది. తెలుగు, కన్నడ చిత్రాలు భారీ దృశ్య వైభవం, హీరోయిజం, వాణిజ్య ధోర ణులకు ప్రతీకగా మారగా, మలయాళ సినిమాలు వాస్త వికతను ప్రతిబిం బించాయి. తమిళ సినిమాలు వాణిజ్య శైలిని సైద్ధాంతిక ఇతివృ త్తాలతో కలిపి బహుముఖ ప్రజ్ఞ చూపగా, హిందీ సిని మాలు విభిన్న కథనాలతో వినూత్నతను అందించాయి.